4

# దాస్యపు కాలము

## ఐగుప్తుకు వలస పోయినది మొదలు నిర్గమమువరకు, క్రీ.పూ. 1706-1491 (నిర్గమ. 1-14)

### I. హెబ్రీయుల దాస్యపు కాలంలో ఐగుప్తు.

ప్రాచీన ఐగుప్తు యొక్క చరిత్ర కొన్ని సార్లు మూడు యుగాలుగా విభజింపబడుతోంది:

**1. ప్రాచీన సామ్రాజ్యము.** మనకు తెలియని ప్రాచీన కాలంనుండి క్రీ.పూ. 2100 వరకు.

**2. మధ్య లేక హిక్సోస్ సామ్రాజ్యము,** క్రీ.పూ. 2100నుండి 1650వరకు.

**3. క్రొత్త సామ్రాజ్యము,** క్రీ.పూ. 1650–525. హిక్సోస్ వెళ్లగొట్టబడినది మొదలు పారసీకుల సామ్రాజ్యములో ఐగుప్తు విలీనమయ్యేవరకు.

మొదటి కాలంలో, దిగువ ఐగుప్తు జాతులను మెనెస్ ఏకంచేసి, మెంఫిస్ అనే ప్రాచీన ప్రధాన నగరాన్ని స్థాపించాడు, మరియు ఐగుప్తును ఏలిన ముప్పై ఒకటవ రాజ వంశాలలో యిది మొదటిది. శతాబ్దాలు గతించిన మీదట, నాల్గవ రాజ వంశం గొప్ప పిరమిడ్లను కట్టింది. ఇంకను తరువాత కాలంలో పన్నెండవ రాజ వంశం, ఎగువ ఐగుప్తులో ఉన్న థెబెస్‌కు అధికారాన్ని మార్చింది. మొదటి కాలం యొక్క ప్రకాశవంతమయిన యుగానికి అక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

హిక్సోసీయులు లేక మధ్య సామ్రాజ్యపు కాపరి రాజులు ఆసియానుండి జొరబడిన షేము వంశపువారు. సామర్థ్యముగల నిర్వాహకులైనా, తొలుత మొరటు అనాగరికులు గనుక, వారి ఏలుబడి క్రింద ఐగుప్తు నాగరికత వెలుగు కాంతి హీనమయ్యింది.

హిక్సోసీయులను వెళ్లగొట్టిన అమోసిస్ క్రొత్త సామ్రాజ్యాన్ని తెచ్చాడు మరియు ప్రఖ్యాతిగాంచిన పద్దెనిమిదవ రాజ వంశానికి అతడు స్థాపకుడయ్యాడు. అందులో ఐగుప్తీయుల అలెగ్జాండరయిన తోత్‌మెస్ III చేరినవాడై యున్నాడు. ఇది, పందొమ్మిదవ రాజ వంశంతో చేరి ఐగుప్తు చరిత్రలో మహా ప్రకాశమానమైన శకముగా వెలసింది. కల్దీయనుండి వచ్చిన హెబ్రీయుల వలస దీని ప్రారంభ భాగంలో అయ్యుండవచ్చు. మరియు ఈ మధ్య కాలంలోని తరువాత భాగంలో వారు ఐగుప్తుకు వలస వచ్చి యుండవచ్చు. ఫరోలు అబ్రాహామును, యోసేపును, యాకోబును ఆదరించిన ఆలోచనకు

యిది లెక్క చెప్పుతుంది. అన్య దేశీయుల పట్ల ఐగుప్తీయులకు ఉండే ద్వేషాన్ని, షేము వంశీయులుగా వీరు మాత్రమే చవి చూడలేదు.

## II. అణచివేత.

హెబ్రీయులు ఐగుప్తీయుల యొక్క అధికమైన ఆదరాభిమానాలను చూరగొంటున్న స్థితిలో ఆదికాండం ముగుస్తుంది. నిర్గమకాండము బానిస వంశం గురించి ఆరంభ మౌతుంది. ఐగుప్తు దేశము "దాస్య గృహము"గా మారిపోయింది. పవిత్రమైన చరిత్ర వెళ్లినంతవరకు, నడుమన వచ్చిన శతాబ్దాలు మౌనం వహించాయి.[1] రాజ వంశాలు పైకి లేవచ్చు పడిపోవచ్చు, దూరపు యుద్ధాలు జరుగవచ్చు, అమోఘమైన గుడులు, వాటి శిథిలాలు ఏవైతే భక్తిపూర్వకమైన భీతిని యింకా లోకానికి కలిగిస్తున్నాయో అవి కట్టబడవచ్చు, అయితే, కేవలం లోక సంబంధమైన మహిమకు దేవుని రికార్డులో చోటులేదు. వాగ్దానం చేయబడిన విమోచనా గాథకు సమయం ఆసన్నమయ్యేవరకు కథ ప్రారంభం కాదు.

కడకు, "యోసేపును ఎరుగని క్రొత్త రాజు ఐగుప్తును ఏల నారంభించెను" (నిర్గమ. 1:8). అతిగొప్ప మేళ్లు త్వరలోనే మరువబడ్డాయి. సలామిస్ యొక్క పద్నాలుగు సంవత్సరాలలో, థెమిస్టోకల్ దేశ బహిష్కరణ చేయబడ్డాడు; వాటర్ లూ యొక్క పదిహేడు సంవత్సరాలలో వెల్లింగ్టన్ యొక్క డ్యూక్‌పై లండన్ అల్లరి మూక పడ్డారు. అయితే హెబ్రీ యోసేపు యొక్క సేవ శతాబ్దాల తరబడి నిలిచిందంటే మనం ఆశ్చర్యపోము. "క్రొత్త రాజు" షేము వంశీయుడైన హిక్‌సోసును ఐగుప్తునుండి తరిమి, స్థానిక ఏలికలను పునరుద్ధరించినవాడై యుండవచ్చు. దాస్యము, నిర్గమము యొక్క ఫరోలు – సేటి I, రామ్‌సేన్ II మరియు మెనెఫ్‌తా అయ్యుండవచ్చు. వీరందరు పందొమ్మిదవ రాజ వంశీయులు. సేటి, హెబ్రీయులు త్వరగా విస్తరించడంచే భయపడ్డాడు. మరియు హిక్‌సోస్ యొక్క దండయాత్ర అతడు సింహాసనాన్ని అధీష్టించడం అనే వాటిని జ్ఞాపకం చేసికొని, హెబ్రీయుల ధైర్యాన్ని కూలద్రోయాలనుకున్నట్టున్నాడు. రాతి బట్టీల పనిలో వారిని కృశింపజేయాలనుకున్నాడు; అయినా వారు విస్తరించారు. చివరకు, ప్రతి మగబిడ్డను నైలునదిలో పడవేయవలసిందిగా అతడు ఆదేశించాడు. అప్పుడు విమోచకుడు వచ్చాడు.

## III. మోషే జననము, పని.

అన్నిటిలో దేశ భక్తుడుగా, కవిగా, విడిపించువాడుగా, చట్టమిచ్చువాడుగా, చరిత్రకారుడుగా, మనిషిగా, మోషే చరిత్రలో గొప్ప స్థానాన్ని వహించాడు. పద్దెనిమిది, పందొమ్మిది రాజ వంశీయులు తమ ఘనకార్యాలను నున్నని రాతిమీద విడిచి వెళ్లారు. ఇటీవల లేవనెత్తబడినవారి మమ్మీల యొక్క ఫోటోలు తీసినా, వారి పేర్లు మరుగున పడ్డాయి. మోషేయైతే తన రికార్డును ఒక వంశంమీదను ఒక మతంమీదను వ్రాసి వెళ్లాడు. దేవుని ప్రజలను వెళ్లనిచ్చేలా ఆ రాత్రి గర్విష్టియైన ఫరో వద్దనుండి అనుమతిని అతడు లాగుకున్నది మొదలుకొని, ముప్పైమూడు శతాబ్దాల తరువాత కూడా మోషే

పేరు ఘనంగానే ఉంది. అతని జీవితం సహజంగానే మూడు భాగాలుగా విభజింపబడు తుంది: నలభై సంవత్సరాలు ఐగుప్తులో; నలభై సంవత్సరాలు మిద్యానులో పరదేశిగా; నలభై సంవత్సరాలు ఇశ్రాయేలీయులకు విమోచకుడు, నాయకుడు, నిర్వాహకుడుగా. అతని చివరి నలభై సంవత్సరాల చరిత్ర, అతని జనుల చరిత్రయే, మరియు అది క్రమబద్ధంగా తరువాత కాల విభజనలో పడుతుంది.

**1. ఐగుప్తులో నలభై సంవత్సరాలు.** – (ఎ) అతని జననము, విద్య. – లేవీయ గోత్రానికి చెందిన అమ్రాము, యాకొబెతులనే భక్తిగల తల్లిదండ్రులకు మోషే జన్మిస్తాడు. మిర్యాము, అహరోనులు సేటి నరహత్య శాసనము బయలు వెడలక ముందు జన్మించి నట్టున్నారు. అయితే వారి మూడవ బిడ్డ అలా కాదు. అధికారులకు ఎరుక లేకుండ అతని జన్మ మూడు నెలలవరకు రహస్యంగా దాచిపెట్టబడింది. రహస్యంగా ఉంచడం యింకా సాధ్యం కానప్పుడు, జమ్ము పెట్టిలో ఉంచి, ఆ సుందరుడైన బాలుడు నైలునదిలో పెట్టబడ్డాడు. ఫరో కుమార్తె అతని కనుగొని, పెంచుకొని, మోషే అని పేరు పెట్టింది. ఆ పెట్టెని, అందులో ఉన్న బాలుని వెంటాడిన మిర్యాము పాలిచ్చి పెంచే నర్సును పిలుచుకొని వస్తానని చెప్పి, తన సొంత తల్లినే తీసికొని వస్తుంది. అలాగున, దేవుని కరుణాహస్తమును బట్టి, రాబోయే స్నేహితుడు, వీడేర్చువాడు మరియు దేశాన్ని సక్రమముగా తీర్చిదిద్దేవాడు ఆనాటి ప్రపంచానికి సాధ్యపడిన అత్యున్నతమైన వివేకపు నాగరికతలోను (అపొ. 7:22), మరియు, తన హెబ్రీ తల్లివలన, లోకంలో ఉన్న గంభీరమైన ఆత్మ సంబంధమగు విశ్వాసంలోను పెంచబడ్డాడు.

(బి) మోషే ఎన్నుకొన్నది. – (మోషే కోరుకున్నది.) మోషే పురుషత్వానికి చేరుకున్నాడు. తాను హెబ్రీయుడనే రహస్యం తనతో ఉంది. ఐగుప్తు పనులమీద అధికారి హెబ్రీయుని కొట్టడం అతడు చూచినప్పుడు, ఆ ఐగుప్తీయుని చంపి, వాని దేహాన్ని యిసుకలో పాతిపెట్టాడు. అన్యాయాన్ని చూచినప్పుడు సహించలేని వేడి రక్తం మోషే నాళాలలో గుండ ప్రవహిస్తుందన్న మాట నిస్సందేహం. అయితే అది ఆ క్షణంలో జరిగిన తొందరపాటు చర్య కాదు. హెబ్రీ. 11:24–26; అపొ. 7:23–25ల్లోనుండి రెండు విషయాలు స్పష్ట మౌతున్నాయి: (1) ఐగుప్తు రాజరికం తనకు ప్రసాదించే దానియంతటి కంటే, బానిసలుగా ఉన్న తన సహోదరుల కొరకు పోరాడడానికి అతడు యిష్టపూర్వకంగా కోరుకున్నాడు; (2) ఇశ్రాయేలీయుల విడుదలకు ధైర్యంగా నెట్టుకొని వెళ్లేలా వారిని పురికొల్పాలని అతడు నిరీక్షించాడు. కాని సమయం యింకా పరిపక్వం కాలేదు, మరియు అతడు గాని, తన జనులు గాని దానికి యింకా సిద్ధపడియుండలేదు. సంకెళ్లు యింకా బిగువు కావాలి, ఈ గొప్ప పనికి మోషే తానే క్రమశిక్షణ పొందాలి. కళలకు, విజ్ఞాన శాస్త్రాలకు ఐగుప్తు మంచి పాఠశాలగా ఉంది; అతని తల్లి ఒడిలో మతం యొక్క ప్రాథమిక పాఠాలు అతడు గ్రహించాడు, అయితే ఈ ఉత్కృష్టమైన పనికి తన్ను తాను సన్నాహం చేసికొనడానికి ముందు అతడు దేవునితో ఒంటరిగా గడుపవలసినవాడైయున్నాడు. మిద్యాను అరణ్యం లోను, సీనాయి యొక్క ఏకత్వంలోను, దేవుడే తనకు ఉపదేశకుడై ఉండగా, అతడు తన విశ్వ విద్యాలయాన్ని కనుగొన్నాడు, మరియు అతడు తన డిప్లమోను పొందాడు.

**2. మిద్యానులో నలభై సంవత్సరాలు** – ఎర్ర సముద్రానికి తూర్పుననున్న మిద్యానుకు

మోషే పారిపోతాడు. సాయంత్రపు వేళ బావి మీదనున్న మలచిన రాతిమీద అతడు కూర్చుండగా, మిద్యాను యాజకుని ఏడుగురు కుమార్తెలు తమ మందకు నీళ్లు పెట్టవచ్చారు. కొందరు మొరటు మంద కాపరులు వీరి మందలను త్రోలివేశారు. అణచబడుతున్న తన సహోదరుల పక్షంగా మోషే ఆత్మ ఎంత ఆవేశంతో ఉండిందో, యిలా అణచబడిన ఈ యువతుల విషయంలో సహితం అది తక్కువగా ఉండలేదు. ఐగుప్తునుండి పారిపోయి వచ్చిన వాని సమయోచితమైన సహాయం అనుకూలమైన పరిచయంగా మారిపోయింది. అతడు యిత్రో కుమార్తెయైన సిప్పోరాను వివాహం చేసికొంటాడు. మిద్యానులో నలభై సంవత్సరాల కాలం నెమ్మదియైన గొర్రెల కాపరి వృత్తిని అనుసరిస్తాడు. వాగ్దాన భూమికి తన జనులను చదునుగా లేని ఆ దేశంగుండా నడిపించడానికి దాన్ని ఎరుకగలవాడై యుంటాడు. కడపటికి, మండుచున్న పొదలో అతనికి దేవ దర్శనం కలుగుతుంది. "అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడై" యున్నట్టు ఆయన తన్ను పరిచయం చేసికొంటాడు (నిర్గమ. 3:6), పితరుల కాలమంతటిలో ప్రధాన పాత్ర వహించిన నిబంధన సరి క్రొత్తదిగా చేసి, ఇశ్రాయేలీయులను విడిపించడానికి మోషేకు ఆనతిని యిస్తాడు. మోషే భయకంపితుడై, మాటలు మందగిల్లినవాడయ్యాడు, రాజుల దర్బారునకు వెళ్లవలసిన తన పనినుండి అతడు వెనుకకు తగ్గుతాడు. అయితే దేవుని యొద్దనుండి మానవాతీత కార్యాలు తన యోగ్యతా పత్రాలుగా ధరించుకున్నవాడై, తనకు ప్రవక్తగా అహరోను ఉండేలా ఆజ్ఞను పొంది, మోషే ఐగుప్తుకు తిరిగి వస్తాడు.

## IV. **అతి బలీయమైన పోటీ.**

చరిత్రలో చాలా గుర్తింపదగిన పోటీ జరిగింది. మిద్యాను భూ భాగాన్ని విడిచిన తరువాత మోషే అహరోనును కలుసుకుంటాడు. వారు కలిసి తమ సొంత జనుల పెద్దలయొద్దకు వెళ్లతారు. వారు తమ పనిని వారికి తెలిపి, నియమింపబడిన సూచక క్రియలచేత దానిని స్థిరపరచారు. అణచబడుతున్న జనులు వారి పనిని అంగీకరించి, వారి పితరుల యొక్క నిబంధన దేవుని యెదుట భక్తితో వంగుతారు. ఫరోతో వారు అంతగా విజయం సాధించలేక పోయారు. మూడు దినాలు ప్రయాణమై పోయి తమ దేవుడైన యెహోవాకు బలియర్పించునట్లు ఇశ్రాయేలీయులను పోనిమ్మని ఆయన పేరట వారతని అడుగుతారు. అంత మర్యాదగా చేసిన మనవిని అంగీకరించియున్నట్టయితే, ఫరోకు మేలుగా ఉండేదే, అతని జనులకు క్షేమంగా ఉండేదే. దీనికి మొదటి ఫలితం సంకెళ్లను బిగించి, భారాన్ని ఎక్కువ చేయడం మాత్రమే. ఫరో వద్దనుండి కఠినమైన నిరాకరణను ఎదుర్కొని, కష్టపడి పని చేస్తున్న తన సహోదరులనుండి చేదైన తిట్లు తిన్నవాడై, మోషే ఎటుతోచనివాడైయుంటాడు. పది తెగుళ్లు లేదా "దెబ్బలు" ఒకదానిమీద ఒకటి పడ్డాయి: నీళ్లు రక్తమయ్యాయి, కప్పలు, పేలు, ఈగలు, జంతురోగం, బొబ్బలు, వడగండ్లు, మిడతలు, చీకటి, తొలిచూలుల మరణం.

**1. పోటీ పడిన విధానం.** – అది కేవలం బానిస వంశానికిని, వారిని అణచే వారికిని మధ్య జరిగే పోరాటం మాత్రమే కాదు; అది ఫరోకు, మోషేకు మధ్య జరిగిన

పోటీ కూడా. అది ఐగుప్తు విగ్రహాలకు దేవుడైన యెహోవాకు మధ్య నిలిచిన జగడం. దాదాపు ప్రతి తెగులు కూడా ప్రకృతి సిద్ధమైన బాధయే; పలు విధములైన పరిస్థితులను బట్టి వాటి అద్భుత సంబంధమైన గుణము తెలుస్తుంది: వాటి తీవ్రత, వెంట వెంటనే అవి హెచ్చింపబడడం; అవి మోషే మాటను బట్టి వచ్చి, వెళ్లడం; మొదటి మూడు సందర్భాల్లో తప్ప తక్కిన వాటిలో ఇశ్రాయేలీయులు మినహాయించబడడం; దాదాపు ప్రతిదీ ఐగుప్తు విగ్రహారాధనకు పెద్ద దెబ్బగా మారింది.

**2. పోటీయొక్క ఆవశ్యకత.** – లోకమందంతటిలో ఒకే ఒక వంశము ఒక్కడే ఒక్క దేవుని యొక్క ఆత్మ సంబంధం కలిగియున్నట్టు జ్ఞాపకముంచుకోవాలి; మరియు విశ్వాసము వారి వంశముయొక్క గుర్తింపు ఏకంగా పోగొట్టుకొనే అపాయంలో ఆ బానిసలు దిగియున్నారు. సంఖ్యలు, ధనము, నాగరికత, అధికారము, ఒకటికి నూరంతలు వారికి విరోధంగా ఉన్నాయి. ఎన్నడును పోగొట్టుకోలేని ఒక పాఠం వారికి అవసరమైయుంది; –అది పోలేదు. ఐగుప్తుయొక్క విగ్రహాలు మట్టిపాలయ్యాయి లేదా ప్రాచీన వస్తువులు పెట్టబడే మ్యూజియమ్సులో మాత్రమే నిలిచిపోయాయి; అయితే ఇశ్రాయేలీయుల దేవుడు నాగరిక ప్రపంచమంతటిచే ఆరాధింపబడుతున్నాడు. ఐగుప్తులో చేయబడిన సూచక క్రియలు అద్భుతములు హెబ్రీయుల సాహిత్యంలో ఎక్కువ స్థలాన్ని పూరించాయి. అతి దేవతారాధన అనేదాన్ని అవలంభించేలా చెరిపివేయబడే దాని మధ్య ఇశ్రాయేలీయులు తమ పితరుల విశ్వాసాన్ని నిలుపుకొనడానికి గాను తమ దేశీయ స్మృతిలోనికి అది ఇమడ్చబడింది.

**3. పోటీయొక్క అంతం.** – కడపటి దెబ్బ మీదపడుతుంది. రాజ భవనంనుండి గుడిసెవరకు, ఐగుప్తులో ప్రతి తలుపును మరణ దూత తట్టి, తొలి చూలులను చంపి వేస్తాడు. కాని హెబ్రీయుల గృహాలు క్షేమంగానే ఉన్నాయి. దేవునికి లోబడి వారు పస్కాను జరిగించుకున్నారు. గొర్రెపిల్ల వధింపబడింది; హెబ్రీ విశ్వాసానికి గురుతుగా, దాని రక్తము గడప కమ్ములకు ద్వార బంధాలకు పూయబడింది. పస్కా పండుగను ఆచరించిన వారి గృహాలను ఆ సంహారకుడు దాటిపోయాడు. ఐగుప్తులో గొప్ప శోకము లేచింది. బంధకాలు ఊడిపడ్డాయి, ఇశ్రాయేలు స్వతంత్రంగా ఉండడానికి తరిమివేయబడింది. కడసారిగా ఫరోయొక్క హృదయం కఠినమయ్యింది. అతడు వారివెంట పడతాడు; పర్వతాల మధ్య వారు చిక్కుకున్నారు, ఎర్ర సముద్రం వారికి ఎదురుగా ఉంది; సముద్రం రెండుగా చీలుతుంది; ఇశ్రాయేలు దాటివెళ్లి రక్షింపబడింది; ఐగుప్తీయులు వారిని వెంటాడి, సముద్రంలో ముంచివేయబడ్డారు.[2]

## V. ఐగుప్తులో జీవించినదాని ఫలము.

ఐగుప్తు బానిసత్వం ఎంత కఠోరంగా ఉందో, అంత ప్రాముఖ్యమైన ఫలితాలను సాధించింది.

**1. ఇశ్రాయేలును అది ఒక దేశపు ప్రజలుగా చేసింది.** – వారు పన్నెండు తిరుగుడు జాతి కుటుంబాలుగా ఐగుప్తులో ప్రవేశించారు. యాకోబును అతని నేరైన సంతతివారు డెభైమంది సేవకులతో చేర్చి, ఆ జాతి అంత కూడా రెండు లేక మూడువేల మందియై

యుండవచ్చు. వారు కనానులోనే నిలిచియుండినట్లయితే, ఒక దజను తిరుగుడు జాతి కుటుంబాలుగా చీలిపోయి ఉండవచ్చు. జన సాంద్రత ఎక్కువగానున్న భూ భాగంలో, అణచేవాడి బలమైన చేతి క్రింద, ఒక దేశపు ప్రజలుగా కుదింపబడ్డారు.

**2. అది వారిని నాగరికులుగా చేసింది. –** కనాను తిరుగుడు జాతిగా వారు వెళ్లారు. వారికి ఎలాటి నాగరికత ఉండేదో ముందుగా చూచాం. వారు ఎక్కువ కాలం గొర్రెల కాపరులుగా ఐగుప్తులో కొనసాగియుండకపోవచ్చు. ఐగుప్తు, అప్పుడు, ఎప్పుడును వ్యవసాయపు దేశంగా ఉంది. పైగా, వెయ్యి సంవత్సరాలవరకు ప్రపంచంయొక్క బుద్ధి కుశలతగల జీవితానికిని, భౌతిక నాగరికతకును అది నాయకత్వం వహించింది. అలాటి పాఠశాలలో అంత దీర్ఘకాలం జీవించిన హెబ్రీయులు దానివలన మేలు పొందదానికి తగ్గ సహజ బుద్ధిగలవారైయున్నారు. ప్రత్యేకించి మోషే, "ఐగుప్తుయొక్క సకల విద్యలను అభ్యసించాడు" (అపో. 7:22); గుదారము నిర్మింపబడిన దానినుండి అతని క్రింద నిపుణులైన పనివారు ఉన్న సంగతి విదితమే (నిర్గమ. 25–40).

**3. దాని ముగింపు సంగతులు జాతీయ విశ్వాసమునందు వారిని స్థిరపరచాయి. –** వారు ఐగుప్తులో స్థిరముగా కొనసాగియున్నట్టయితే, అటు జాతీయ విశ్వాసము, ఇటు జాతీయ గుర్తింపు అనే రెండింటిని కోల్పోయి ఉండేవారే. దేవుడైన యెహోవా నేర్పించిన[3] పాఠాలను ఇశ్రాయేలు ఎన్నడును మరిచి పోకుండ ఉండేలా ఐగుప్తు నల్లబల్లగా రూపొందింది. విగ్రహారాధనకు అప్పుడప్పుడు మరలినా, దీర్ఘకాలంలో వారు తమ విశ్వాసానికి నమ్మకంగా ఉన్నారు. రెండు వందల సంవత్సరాలుగా అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు యాత్రికులుగా జీవించిన కనానుకు తిరిగి వచ్చి, యిప్పుడు దానిని జయించి, స్వాధీనపరచుకోవలసియున్నారు. అయితే అంతా ఒకేసారి కాదు. కొద్ది దినాల ప్రయాణము వారిని కనానుకు తెచ్చియుండేదే. వాగ్దాన భూమిని వారు స్వంతం చేసుకోదానికి, ఒక జాతికి చెందిన తెగగా నిర్వహింపబడడానికిని, క్రమశిక్షణకును మధ్య నలభై సంవత్సరాలు వచ్చి నిలిచాయి.

సూచనలు

[1]ఐగుప్తులో వారు జీవించిన కాలము పరిష్కరింపబడని సమస్యలలో ఒకటి. హెబ్రీ బైబిలులో అది నాల్గువందల సంవత్సరాలన్నట్టు (ఎక్కువ సరిగా, నాల్గువందల ముప్పై) చేస్తుంది. ఆది. 15:13; నిర్గమ. 12:40, 44; అపో. 7:6 లను పోల్చి చూడు. పౌలు అనుసరించిన నిర్గమ. 12:40, 41 యొక్క సెప్టూజంట్ పితరులు కనానులో సంచరించిన దానితో చేర్చి, గలతీ. 3:17లో నాల్గువందల ముప్పై సంవత్సరాలుగా చెప్పబడుతుంది. [2]దాటే చోటును గూర్చి విశేషమైన చర్చ కొరకు మెగార్వే యొక్క "బైబిలు భూములు" రచనలో 438–443లను చూడు. [3]Dean had "wrought."

**మోషే: జీవితంలోని 3 కాలాలు**

40 సంవత్సరాలు ఐగుప్తులో యువరాజుగా
40 సంవత్సరాలు మిద్యానులో కాపరిగా
40 సంవత్సరాలు అరణ్యములో ఇశ్రాయేలీయులను నడిపించు ప్రవక్తగా